"... ... ... ..."

ఏమని సంబోధించాలో తెలియక సంబోధన దగ్గర ఖాళీస్థలం పూర్తి చెయ్యకుండా ఉంచేశా.

వివాహమనేది పవిత్రమైన బంధం. కాని ఆ పదాన్ని పలకడానికి కూడ మీకు అర్హతలేదు. ఎవరికెంత ఋణానుబంధమో ఎవ్వరికీ తెలియదు మన ఋణం తీరి పోయింది అంతే. నేను ఇంగ్లీషు చదువులు చదువుకోని శుద్ధ మొద్దును కావచ్చుకాని గీతలోని ఈ శ్లోకాన్ని చూడండి.

'అభయం సత్త్వ సం శుద్ధి
జ్ఞాన యోగ వ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ
స్వాధ్యాయస్తప ఆర్జవమ్ !'

ఇందులో 'ఆర్జవమ్'అనే పదానికి అర్థం తెలుసుకోవాలని ఎప్పుడైనా ప్రయత్నించారా? శరీరము, మాట, మనస్సు, ఈ మూడునూ ఒకే రీతిగా వర్తించుట. అనగా త్రికరణశుద్ధి కలిగియుండుట. విష జంతువులగు సర్పాదులు వక్రస్వభావముతో ప్రవర్తించును. కావున వక్ర స్వభావముతో ప్రవర్తించు మానవులునూ విష జంతువులతో సమానులే.

నీవు శరీరము వేరు, మాట వేరు మనస్సు వేరు అన్నట్లు ప్రవర్తిస్తావు ఊసరవెల్లిగా, సమయానుకూలంగా రంగులు మారుస్తావు. ఆది మధ్యాంతాల మధ్య అటూ-యిటూ ఊగిసలాడుతూ స్థిరత్వంలేని నీతో నా జీవితం ముడిపడ్డందుకు సిగ్గుపడుతున్నాను.

ఆ జీవితం మీద రోత, అసహ్యం జుగుప్స కలిగి వెళ్లిపోతున్నాను. సహజవాంఛలనే బురఖా క్రింద పెడత్రోవ పట్టావు నీవు. కాని నేను జితేంద్ర సంరక్షణలో, వాడి క్రమానుగత వికాసంలో ,వాడి పురోగతిలో పునీతురాలనవడానికి వాడ్ని తీసుకొని నీకు అందని సుదూర తీరాలకి వెళ్లిపోతున్నా. అనవసరంగా నాకోసం వెదికించే ప్రయత్నం చెయ్యొద్దు. అభాసు పాలవగలవు.

ఇట్లు
రేఖ.

రైలు వేగాన్ని పుంజుకొన్న కొలదీ రేఖ ఆలోచనల ఒరవడీ ఎక్కువైంది. ట్రైన్ వెంబడి పరుగెత్తినట్లనిపించే చెట్లు చేమాదులు, ఎలక్ట్రిక్ స్తంభాలు, వాటితాలూకు తీగలు, వెనక్కి మళ్ళుతున్నట్లుగానే రేఖ ఆలోచనలు వెనక్కు మళ్ళాయి.



# అభిమానవతులు

'వసంత'

అమ్మ చల్లని ఒడిలో, ఆప్యాయాను రాగాల్ని రంగరించి పోసే కన్నతల్లి చేతిలో తండ్రిలేని లోటులేకుండా పెరిగింది.

బోలెడంత ఆస్తి, లంకంత ఇల్లు దేనికి కొదువలేదు. భార్య చచ్చిపోతే ద్వితీయం చేసుకొన్నాడని అన్న మొదటి భార్య కొడుకు రాఘవను తెచ్చి రేఖతోపాటు పెంచింది. సీతమ్మ వాళ్ళను చూసి తన రెండు కళ్ళని మురిసిపోయేది.

ఇద్దర్నీ చిన్నప్పటినుండీ 'మొగుడూ, పెళ్ళాం' అని పిలిచేవాళ్ళు మగపిల్లవాడైనా రాఘవ బయట పడేవాడుకాదు కానీ, బావను చూసినపుడల్లా పురివిప్పిన మయూరిలా రేఖ మనస్సు సంతోషంతో నాట్యం చేసేది. ఇద్దరూ కలిసి చదువుకునేవాళ్ళు, ఆడుకునే వాళ్ళు. కాసేపు బావ కనబడకపొయ్యేసరికి బెంగపెట్టుకొని తల్లడిల్లేది రేఖ.

పల్లెటూరి చదువు అయిపోయింది. ఆడపిల్లకు చదువులెందుకు లెమ్మని సీతమ్మ అనడంతో రేఖ చదువుకు, ఫుల్‌స్టాప్ పడింది. రాఘవ పట్నం వెళ్ళాడు.

సెలవులు ఎప్పుడు వస్తాయా, బావను ఎప్పుడు కన్నుల నిండుగా చూస్తానా అని తహతహ లాడేది రేఖ. రావడం కొంచెం ఆలస్యమైతే ప్రేమతో కూడిన అనురాగంతో విసుగుకునేది. ముద్దుముద్దుగా ఇంతాలస్యమా రావడానికి అంటూ మూతి పెట్టేది. రేఖను సముదాయించి ప్రసన్నురాలిని చేసుకునేసరికి తలప్రాణం తోకకు వచ్చేది రాఘవకి.

సెలవులన్నీ యిట్టే అయిపొయ్యేవి. యిద్దరూ చెట్టాపట్టా లేసుకుని గట్ల వెంబడి తిరిగేవాళ్ళు. కొబ్బరి బొండాలు పాలాయిచేత కొట్టించుకొని కడుపునిండా త్రాగి సేద తీరేవాళ్ళు. ఎండాకాలమైతే ముంజిలు ఎంచక్కా తిని వచ్చేవాళ్ళు. సీతమ్మ 'అన్నాలకి లేవండర్రా' అంటే 'ఆకలి లేదంటూ' నసిగేవాళ్లు. సుతారంగా కోపడుతున్నట్లుగానే "అన్నాలు తినకపోతే ఎలాగర్రా ? ఇంకా చిన్న పిల్లలా మీరు గోరు ముద్దలు తినడానికంటూ' ఆప్యాయంగా కసురుకుంటూ బతిమలాడి తినిపించేది వాళ్ళిద్దరికీను.

రాఘవ సమక్షంలో కాలం ముందుకు నడుస్తున్నట్లే తెలిసేది కాదు. అంతా మైమరుపు, మైకంగా వుండేది రేఖకు.

"బావా ! బావా ! అంటూ వెన్నంటి తిరిగేది. సీతమ్మ ముసి ముసిగా నవ్వుకొని ఉల్లాసపడుతూ పైకి మాత్రం 'బావ వస్తే మాత్రం, ఒళ్ళు, గిళ్ళు తెలియదమ్మా పిల్లకి" అనేది.

బావ వ్రాసిన ఉత్తరం చూసి మురిసిపోయింది రేఖ. ట్రైను దగ్గరకు వెళ్లడానికి సింగారించుకొని పోలయ్యను బండి కట్టమంది.

సీతమ్మ సుస్మితంగా మందలించింది రేఖను "బావతో మునుపటిలా అంత చనువుతో తిరుగకూడదు. ఆ మూడు ముళ్ళు

పడనియ్యి. ఆ తర్వాత మీ ఇష్టం'' అంటూ

సిగ్గేసి లోపలికి తుర్రుమంది రేఖ. అద్దం ముందు నిలబడింది. తనలో వచ్చిన మార్పుకు తనకే ఆశ్చర్య మనిపించింది. అందమైన ఒంపులలో మలచిన పాలరాతి శిల్పంలా వున్న శరీరం, వింత కాంతుల్ని వెదజల్లుతున్న నయనాలు, శంఖంలా నిగ నిగా మెరిసే మెడ, ముద్ద మందారంలా ఉన్న చెక్కిళ్ళు, చిరుగాలికి చిందులేసే ముంగురులూ — అంత పరీక్షగా చూసుకోలేదు ఎప్పుడునూ. చైతన్య స్రవంతిలా వుంది.

బావ వచ్చేసినట్లున్నాడు ఎదురెళ్ళడానికి సిగ్గేసింది. అలాగే నిలబడింది రేఖ. ''రేఖ ఏది అత్తా!'' అంటూ రాఘవ అడుగుతుంటే రేఖ శరీరం పులకరించింది, ఆనందాతిశయం వల్ల.

రేఖ గదిలోకి వచ్చేడు రాఘవ, అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఎఱ్ఱ గులాబీలా మృదువుగా, సున్నితంగా చంద్ర బింబంలా మెరుస్తున్న గుండని వదనంతో — కళ్ళు మరి త్రిప్పుకోలేకపోయ్యాడు రాఘవ.

రెప్పవాల్చకుండా తననే చూస్తుంటే రేఖ కనురెప్పలు క్రిందకు వాలాయి సిగ్గుల

# అభిమానవతులు

బరువుతో.

రాఘవ నెమ్మదిగా తడబడే అడుగులతో రేఖ దగ్గరకు వచ్చాడు. చటుక్కున వంగి ఇంద్రధనస్సులా వంగి ఉన్న రేఖ పెదాల్ని, తన పెదవులతో...ఆ తీయటి మధురానుభూతి పోయినిచ్చినా స్త్రీకి శీలం నిప్పుకణికలాంటిది. వ్యక్తిత్వాన్ని, నిలుపుకోవాలి. చివరికి భర్త కాబోయే బావదగ్గరైనా అంటూ అంతరాత్మ ఎదురు తిరిగేసరికి రేఖ చివాలున బావను తప్పించుకొని యువతలకి వచ్చేసింది. బావ దగ్గరకు వెళ్ళాలని ఇంకా ఏమేమో మృదు మధురపు ఆలోచనలతో తీయటి కోరికలలో శరీరం ప్రభావితమైనా మనసు నిదానించింది.

సీతమ్మ అడిగింది ''బాబూ ! తొందరగా ఆ రెండు అక్షింతలూ వేయించేస్తే'' అంటూ

''చదువు అవనీయి అత్తా'' అని వినయ విధేయతల్ని ప్రదర్శించాడు రాఘవ.

''అలాగేలే బాబూ! పెళ్ళైతే చదువు బాగా సాగదు'' అంటూ నవ్వింది సీతమ్మ. రేఖకి ఇద్దరిమీద మండుకొచ్చింది. కాని తను బయటపడ్తే బరితెగించిన ఆడదని తనను చూసి నవ్వరూ. తనను అడగ కూడదూ ? వెంటనే 'సరే' అంటూ తలూపేది. ఎన్నాళ్ళీ విడ బాటు!... ఎందుకీ ఎడబాటు విసుగేసింది రేఖకి.




బావ ఈసారి పట్నం వెళ్ళేటప్పుడు రేఖ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

'పిచ్చి పిల్లా !' అంటూ ఆప్యాయంగా తల నిమిరింది సీతమ్మ.

సెలవులకు క్రమంగా పల్లెటూరు రావడం తగ్గించేసాడు. అమ్మగోల భరించలేక వచ్చినా ఒకటి అరా రోజు లుండి — తోచడం లేదూ, చదువుకోవాలంటూ వెళ్ళిపోయేవాడు, పెద్ద చదువు కదా, కష్టపడి చదువుకోవాలి అంటూ సమాధానపడేది - సీతమ్మ.

ఉద్యోగంలో చేరిన రాఘవను చూసి సీతమ్మ గర్వపడింది. ఆ కళ్ళు వింతకాంతుల్ని వెదజల్లాయి గర్వాతిరేకంవల్ల.

గంభీరంగా, హుందాగా, పెద్దమనిషితనం కొట్టవస్తున్నట్లు కనవడ్డ బావను చూసి సిగ్గుపడి తలుపు చాటున నక్కింది రేఖ.

''ఏరా! ఇప్పుడైనా చేసుకుంటావా పెళ్ళి'' సీతమ్మ అడిగింది. ఏమంటాడోనన్న ఆదుర్దా, ఆందోళనతో కొంచెము ముందుకు వచ్చి చూచింది రేఖ బావవైపు.

క్రీగంట రేఖనే చూస్తూ అర్థయుక్తంగా నవ్వాడు రాఘవ. సిగ్గులమొగ్గై తూనీగలా తుర్రుమంది లోపలికి రేఖ.

సిద్ధాంతి వచ్చాడు. లగ్నాలు నిశ్చయించాడు. కోరుకున్న భర్త, పల్లవులు పండించుకునే వేళ నా జన్మ సార్థకమైనదనుకుంటూ అతని ఒడిలో వాలిపోయి కరిగిపోయింది రేఖ.

''పట్నం కాపురం ఎప్పుడు పెడతావు బాబూ!'' అడిగింది సీతమ్మ.

''ఇప్పుడు కాదులే అత్తయ్యా! నెలకి ఇరవై రోజులు క్యాంపులో వుండాలి. అది ఒకత్తె వుండలేదు. 'చిన్నపిల్ల' '' అన్నాడు రాఘవ.

'చిన్నపిల్ల' అన్నందుకు రేఖకు చిరుకోపం వచ్చింది.

''చిందులేసే ఆ చిరుకోపమంటేనే నా కిష్టం'' అంటూ రేఖ చెవిలో గుసగుసలాడి సీతమ్మ చూడకుండా ఆ పెదాలమీద మెత్తగా ముద్రవేశాడు రాఘవ. ముడిచి పోయింది రేఖ.

పెళ్ళై నాలుగేళ్ళయింది. వారి దాంపత్య జీవనానికి చిహ్నంగా కొడుకు పుట్టాడు. వాడిని 'జితేంద్ర' 'జితేంద్ర' అంటూ అపురూపంగా చూసుకొని మురిసి పోయ్యేది రేఖ.

భర్త వచ్చినప్పుడల్లా ఖస్సు, బుస్సు మంటూ వుండేది రేఖ. ''బిడ్డతల్లిని అయ్యాను. ఇంకా పుట్టింట్లో ఏమిటి బావా?'' అంటూ. అత్తింటికి వెళ్ళి అడపా దడపా పుట్టింటికి వస్తుంటే అదొక అనిర్వచనీయమైన ఆనందము. పుట్టిన దగ్గరనుండీ, పుట్టిన వూళ్ళోనే వుండి ఎప్పుడో చుట్టపు చూపుగా భర్త వస్తుంటే రేఖకు చిరచిరలాడుతుండేది. అప్పటికి గట్టిగానే అడిగేది.

''పెళ్ళైన తర్వాత భర్త దగ్గర కెళ్ళడం రివాజు అమ్మను అంటి పెట్టుకొని ఉండడం నలుగురిలో నాకు చిన్నతనంగా ఉంది''

''పిచ్చిదానా! నేను సరిగ్గా యింట్లోనే వుండను. ఒంటరిగా చంటి పిల్లవాడితో ఎలా వుంటావు చెప్పు. ఇన్నాళ్ళు ఓపిక పట్టావు. ఇంకా కొన్నాళ్ళు ఓపిక పట్టావంటే ప్రమోషన్ వస్తుంది క్యాంపు లుండవు ఇంటిపట్టున వుండవచ్చు'' అప్పుడు తప్పక తీసికెళ్తా అంటూ సమాధానపరిచాడు రాఘవ.

ఉన్నట్టుండి ఒకరోజు సీతమ్మ విరుచుకొని పడిపోయింది బ్లీడింగ్ ఎడతెరిపిలేని రక్తస్రావము. ఆ పల్లెటూరి డాక్టరు శాయశక్తులా ప్రయత్నం చేసాడు కానీ బ్లీడింగ్ కంట్రోలవలేదు. జితేంద్రను పోలాయి దగ్గర వదిలి జాగ్రత్తగా ఉండమని చెప్పి అపస్మారక స్థితిలోవున్న సీతమ్మను పట్నం తీసికెళ్లి ఆస్పత్రిలో జాయిన్ చేసింది ఆ డాక్టరు సాయంతో.

అక్కడ డాకర్లు ముఖం వాచేలా చివాట్లు వేశారు. ''సంసారం గుట్టు, రోగం రట్టు'' అని తెలియకుండా యిదేదో

# అభిమానవతులు

మహాపరాధం అని చెప్పడం మానేస్తారు కొంపలంటుకున్న తర్వాత పశ్చాత్తాప పడ్తారు కాని అప్పటికే పరిస్థితి చేయిజారి పోతుంది. ఎటువంటి రోగమైనా మొదట్లో జాగ్రత్తపడితే తగ్గిపోతుంది. 'ధూమ్ ధాం' అంటూనే అన్నీ టెస్ట్ లు చకా చకా చేశారు. కాన్సర్ సర్విక్స్ ఆఖరిస్టేజిలో వుంది. ఊపిరి తిత్తులలో కూడ సెకండరీస్ బయలుదేరాయి. బ్రతకడం కష్టం. ఉపశాంతికి మాత్రం ట్రీట్‌మెంటు యిస్తామని తేల్చి చెప్పారు.

బావ ఎడ్రసు కూడ సరిగ్గా తెలియదు రేఖకి. ఇన్నాళ్ళు ఆ అవసరం రాలేదు. అందుకనే తెలుసుకోలేదు తెల్చిన సీతమ్మ అపస్మారక స్థితిలో ఉంది.

సీతమ్మ మంచము దగ్గరున్న స్టూలు మీద కూర్చుంది రేఖ దిగులుగా బయటకి అలా చూస్తూ ఉండిపోయింది అయోమయంగా.

బావ ఆదుర్దాగా వస్తూ కనబడ్డాడు. ధైర్యంతో, సంతోషంతో రేఖ కళ్ళు మిలమిల లాడాయి.

చివాలున లేచి ''బావా! బావా!'' అంటూ పరుగెత్తింది అప్పుడు కాకపోతే మళ్ళీ బావ జాడ తెలియదేమో అన్నంత గాభరాగా.

రేఖను చూసి ఆగాడు రాఘవ. అతని భృకుటి ముడిపడింది, రేఖను చూసిన సంతోషం అతనిలో ఛాయగానైనా లేదు. కానీ రేఖ అతని స్థితిని గమనించే పరిస్థితిలోలేదు.

అతని చేతిని గట్టిగా పట్టుకొని వార్డు లోకి లాక్కుపోయింది రాఘవను.

అపస్మారకంగా పడిఉన్న సీతమ్మను చూడగానే ఉలిక్కి పడ్డాడు. చైతన్యాన్ని కోల్పోయి. మాటా మంతీ లేకుండా పడి వున్న అత్తను చూడగానే అతని అంతరంగంలో చిన్న బాధ లాంటిది కలిగింది.

''అత్తయ్యా!'' అంటూ ఆర్ద్రంగా పిలిచాడు పలుకుతుందేమోనని.

''మూడు రోజులనుండి యింతే బావా!'' దిగులుగా అంది రేఖ.

''ఇన్నాళ్ళు ఎందుకు ఊరుకొన్నారు?''

''చివరి దాకా నాకు తెలియదు బావా.''

''డాక్టరుతో నేను మాట్లాడుతా. గాభరా పడ''క అంటూ గబగబా వెళ్ళిపోయ్యాడు రేఖ ఉనికినే మరచినట్లుగా.


ఉస్సూరుమంది, రేఖ. 'కనీసం మన యింటికి వెళ్దాం. వస్తావా?' అనికూడ అడుగలేదు. ''మనయిల్లు'' అని అనుకోగానే రేఖ వొళ్ళు ఝల్లుమంది వింతైన అనుభూతితో.

బావ తిరిగి వచ్చేదాక ఒంటరిగా, స్పృహ తప్పి ఉన్న అమ్మదగ్గర ఉండాలంటే పిచ్చి పట్టేటట్లుగా ఉంది. మనస్సు స్థిమితంగా ఉండలేదు. ఆలోచనలను రానివ్వకుండా కాసేపైనా ఉండాలని వార్డు బయటికి వచ్చింది రేఖ ప్రక్క వార్డులో బావ కనబడ్డాడు. తన కళ్లను తనే నమ్మలేక పోయింది ఆ వార్డు దగ్గరగా వెళ్లి నిలబడింది రేఖ. బావే... నిజంగా తన బావే. అతను వెళ్ళేదాకా నిశ్శబ్దంగా నిలబడింది రేఖ. బావ అర్ధగంట తర్వాత వెళ్లాడు.

బావ నిలబడిన బెడ్ దగ్గరికి తడబడే అడుగులతో వెళ్లింది రేఖ. ఒక ముసలమ్మ దిగులుగా కూర్చొని ఉంది ప్రక్కస్టూలు మీద.


''ఈమె మీకు ఏమవుతుందండి? జబ్బేమిటి?'' ఇటువంటి కుశలప్రశ్నలు హాస్పిటల్‌లో అలవాటే.

అందుకనే మామూలుగానే ''నాకూతురికి ఎబార్షన్ అయింది. అప్పటికీ నెత్తి, నోరు కొట్టుకుంటూ చెప్తున్నా. ఉన్న యిద్దరు చాలు. ఇక పిల్లలెందుకని? మగ పిల్లవాడు కావాలట వంశాన్ని ఉద్ధరించాలట. చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నా ఈ ఛాదస్తాలేమిటో'' తన సొద వెళ్లబోసుకొంది ముసలమ్మ. పాతకాలపు మనిషైనా నవీనతలోకి తొంగి చూస్తున్నాయి ఆమె భావాలు



## ఉ చి త ము

శక్తివంతమైన
4 బ్యాండ్ ఆల్ వరల్డ్
"సెన్ - సేషనల్"
ట్రాన్సిస్టర్ నెలకు
రు 5/- వంతున
వాయిదాల చెల్లింపుపై



ఇపుడు లభించును. ధర రు. 195/- 2 యేండ్లు గ్యారంటీ ప్రతి పెట్టెతో ఒక ప్రత్యేక బహుమతి. ఆర్డరు ఇంగ్లీష్‌లో లేక హిందీలో పంపండి.

**LITZ AGENCIES (APM)**
**Post Box No. 1267,**
**Delhi-6.**

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!



# అభిమానవతులు

"ఇప్పుడు వచ్చి వెళ్ళేరతను?"

"అల్లుడు"

"అల్లుడా? అంటే ?! "

"ఏంటలా ఆశ్చర్యపోతావు! నా కూతురి మొగుడు"

నెత్తిమీద పిడుగు పడ్డట్లైంది రేఖకి. కళ్ళు బైర్లు కమ్ముతూంటే ఇక అక్కడ నిలబడలేక గిరుక్కున వెనుతిరిగి వచ్చింది.

"అమ్మా!" అంటూ ఆక్రోశిస్తూనే అమ్మ దగ్గరికి వెళ్ళింది. నిర్జీవమైన తల్లి శరీరాన్నిచూసి కొయ్యబారిపోయింది. సీతమ్మ ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయి అప్పటికే చాలసేపైంది. ఇక రేఖను ఓదార్చి సేద తీర్చేవాళ్ళు ఎవరు ?

రాఘవ వచ్చి ఓదార్చబోతే రేఖ వొళ్ళు భగ భగా మండింది. అమ్మ చితికి నిప్పు అంటిస్తూంటే వారించాలనుకుంది రేఖ. కానీ అది అమ్మ చిరకాల వాంఛ. అల్లుడి చేతుల్లో ప్రాణాలు పోవాలనీ, బూడిద అవాలనీను.

అమ్మ లేకుండా వొంటరిగా వచ్చింది, ఇంటికి తర్వాత వస్తానని చెప్పిన రాఘవను ఏవగింపుగా చూసి: బోసిగాఉన్న యింటినీ, అమాయకంగా బోసినోటి నవ్వుతో మురిపిస్తున్న జితేంద్రను చూసి గుండెలు తరుక్కుపోగా కుళ్లి కుళ్లి ఏడ్చింది రేఖ.

తిరిగ్గా వచ్చాడు రాఘవ. సీతమ్మ దిన వారాలు ఘనంగానే చేశాడు. ఈసారి మొండి కేసింది రేఖ "నన్ను వెంట తీసికెళ్ల"మని.

తర్వాత తీసికెళ్తానని నచ్చచెప్పపోయ్యాడు రాఘవ. కానీ ఆ ఊళ్లో పెద్దలు కూడ "అమ్మాయి బాగ దిగులేసుకొంది. పిల్లాణ్ణి పెట్టుకొని ఒంటరిగా ఉండలేదు తీసికెళ్ళ మ"ని బోడి సలహా యిచ్చారు.

పల్లెటూళ్లలో ప్రతివారి సంగతీ తమకే కావాలంటూరు అని విసుక్కుంటూనే ప్రయాణం చేయించాడు రేఖను. భర్త ఇంటికి వెళ్తున్న ఆనందమే లేదు ఆమెకు. అడంతా తల్లిపోయిందనే దిగులని సరిపెట్టుకొన్నారు యిరుగు పొరుగువాళ్ళు. జీవచ్ఛవంగా గృహ ప్రవేశం చేసింది రేఖ.

హాస్పిటల్లో రేఖను చూసిన ముసలమ్మ బోసి నోరంతా తెరచి నవ్వుతూ "మా అల్లుడి చుట్టానివా ? మరి ఆ సంగతి నాకు చెప్పలేదే" అంటూ చంకలోని పిల్లవాడ్ని తీసికొంది.

తదేకంగా పిల్లవాడ్ని చూసింది లోపల పండుకొని నిద్రపోతున్న పిల్లల్ని లేపితీసుకొచ్చి ముగ్గురి ముఖాల్లోకి గుచ్చి గుచ్చి చూసిందిముసలమ్మ. ఆ ముగ్గురి పిల్లల్లోనూ రాఘవ పోలికలు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. ఆమె ముఖం వివర్ణమైంది.

రేఖవైపు చూసింది ముసలమ్మ. ఆ చూపుల వేడిని తట్టుకోలేక తలవాల్చేసింది రేఖ.

"అత్తయ్యా! వాళ్ళకి కావలసినవి చూడు" అంటూ చల్లగా జారుకున్నాడు రాఘవ.

జితేంద్రను ఆడిస్తున్నారు ఆ పిల్లలిద్దరూ కలసి. పసిహృదయాలు, కలుషితం కాని మనస్సులు వాళ్ళవి.

రేఖ చేతిని ఆప్యాయంగా పట్టుకొని వంటింట్లోకి తీసికెళ్ళిందామె. నెమ్మదిగా సంగతులన్నీ తెలుసుకొంది. తలపట్టుకొంది బాధతో.

"అమ్మాయీ ! అంటే నీ పెళ్ళికి నాలు గేళ్లకి ముందుగానే రాఘవ, కల్యాణీ రిజిష్టరు మ్యారేజి చేసుకొన్నారు. వాళ్ళకి చదువు కుంటున్నప్పటి నుంచీ పరిచయం. ఇప్పుడు కూడ అది రాఘవకిస్టెనోగా చేస్తుందిఆ ప్రయివేటు కంపెనీలో. అప్పటికీ నేను తొందర పడవద్దని హెచ్చరించాను. ఆయన అటువంటి వారు కాదమ్మా అనేది కళ్యాణి. కళ్యాణిని చేసికొన్నప్పుడు కూడ నిన్ను ఎందుకు చేసికొన్నట్లు? మాటవరుసకైనా మాతో చెప్పలేదు మేనత్త దగ్గర పెరిగాననీ,మేనత్త కూతురు ఉందనీ."

రేఖ చేత బలవంతంగా ఎంగిలి చేయించిందామె. ఆమె మమతానురాగాలకి దూరమైపోయిన అమ్మ పదే పదే గుర్తుకి వచ్చింది రేఖకి.

హుషారుగా వచ్చిన కళ్యాణి సంగతంతా విని ప్రమాన్పడి పోయింది.

ఆ రాత్రి రాఘవ యింటికి రానేలేదు. ఆ వాతావరణానికి ఆడవాళ్లిద్దరూ సర్దుబాటు చేసికొన్నాక వెళ్దామనే ఉద్దేశ్యంతో.

రాత్రంతా దీర్ఘాలోచన చేసింది కళ్యాణి.

తెల్లవారగానే రేఖ రెండు చేతులూ పట్టుకొని "ఇందులో నా పొరపాటు ఏమీ లేదు. తెల్లనివన్నీ పాలు–నల్లనివన్నీ నీళ్ళు అనుకునే నేను,రాఘవ తేనె మాటలకు మోసపొయ్యాను. రాఘవతో నా బంధాలన్నింటిని త్రెంచుకొని,

నా పిల్లల్ని తీసికొని వెళ్ళిపోతున్నా. తండ్రి లేని వాళ్ళైన నా పిల్లలు తల్లి లేనివాళ్ళైన నాడు నీవు ఆదరించు.'' అంటూ తల్లినీ, పిల్లల్నీ తీసికొని వెళ్ళిపోయింది కళ్యాణి.

రేఖ దిగ్భ్రాంతురాలైంది. ఈ సంఘటననూ, ఈ పరిణామాన్ని తను ఊహించలేదు. కళ్యాణికీ, తనకూ వాగ్యుద్ధంలాంటిది జరుగుతుందనీ, కళ్యాణిని అవమానపరిచి అవహేళన చెయ్యాలనీ, బలవంతంగానైనా సరే ఆమెను బయటికి ఈడ్చిపారెయ్యాలనీ ఎన్నెన్నో అనుకుంటూ వచ్చింది. కానీ ఇక్కడికి వచ్చాక తద్విరుద్ధంగా జరిగింది. జరిగినదానికి పశ్చాత్తాపంలాంటిది కలిగింది రేఖకి. కళ్యాణి విశిష్టవ్యక్తిత్వం, ముక్కుకి సూటిగా పొయ్యే గుణం, తాను నమ్మిన బాట మీద ధైర్యంగా, సాహసంగా ముందడుగు వెయ్యడం ఎంతో నచ్చాయి రేఖకి.

కళ్యాణిపట్ల రేఖహృదయం ఆర్ద్రమైంది. తన బావ చేసిన నేరానికి యింకో స్త్రీ అవమానపడడం— మోసగింప బడడం సహించలేకపోయింది. అందుకనే తనూ, తన బిడ్డా దూరంగా వెళ్ళిపోతే కళ్యాణీ, రాఘవల మధ్య రాజీ ఏర్పడుతుందని తలచి యిల్లు వదిలేసి ప్రయాణం చేస్తోంది.

రేఖ ఉత్తరం చదవగానే, వాళ్ళ ఊరు పరుగెత్తాడు రాఘవ. ఇంటికి వేసి ఉన్న పెద్ద తాళం కప్ప వెక్కిరిస్తూ కనబడింది. వాకబు చేశాడు. పొలాన్నంతా కౌలుకిచ్చేసి వెళ్ళిందని తెలిసింది. ఎడ్రస్సు అడిగాడు. ఎవ్వరూ చెప్పలేక పోయారు. పాలేరు పోలయ్యను తఱచి, తఱచి అడిగాడు. ఎందుకో అతనికి తెలుసుననిపించింది రాఘవకి. ముందు తెలియదన్నాడు. గట్టిగా అడిగే సరికి ''నాకు తెలుసు బాబూ! కాని మీ లాంటి పయోముఖ విషకుంభం లాంటి వాళ్ళకి ఆ చల్లనితల్లి ఆచూకీ యిచ్చి పాపం కట్టుకోలేను. వాళ్ళ ఉప్పు కారంతో పెరిగిన శరీరమన్న మమకారమే కాదు, ఆ అమ్మకి యింకా అన్యాయం జరుగుతే ప్రపంచమే తల క్రిందులవుతుందనీ'' అంటూ కళ్లనుండి ఉబికివస్తున్న నీటిని పైపంచతో తుడుచుకొన్నాడు పోలయ్య.

రెక్కలు కట్టుకొని కళ్యాణి దగ్గర వాలాడు రాఘవ.

''ఇలా చెప్పా పెట్టాకుండా రావడం ధర్మమేనా కళ్యాణీ. ఆలుమగల అనుబంధం అంత తేలిగ్గా తీసిపారేసే గడ్డిపోచలాంటిది కాదు కళ్యాణీ. చినప్పుడే అత్తయ్య నన్ను చేరదీసి పెంచి, యింతటివాడ్నిగా తీర్చిదిద్దింది అందుకనే తల్లిలాంటి అత్తయ్య నోరువిప్పి అడిగినప్పుడు కాదనలేకపోయ్యా.''

''అంటే...ప్రేమకోసం ఒక పెళ్ళి... పెద్దల్ని తృప్తిపరచడానికి ఒక పెళ్ళా? చాల బాగుంది. కానీ పెళ్ళి అనేది మీ దృష్టిలో ఒక వ్యాపారం లాంటిది కావచ్చు. కాని నా దృష్టిలో అదొక పవిత్రమైన బంధం. నూరేళ్ళ పంట. పెద్దలు చేసినా, యువతీ యువకులు ముందంజ వేసి చేసికొన్నా అది జయప్రదం, మంగళప్రదం అవాలంటే వాళ్ళ మనస్తత్వాల్ని బట్టి గుణగణాదుల్నిబట్టీ వుంటుంది. యువతీ యువకులమధ్య తళుకు బెళుకుల ఆకర్షణలకన్నా, పరస్పర అవగాహనం, కష్ట సుఖాల్లో, క్లిష్టపరిస్థితుల్లో కూడ ఒకే బాట, ఒకేమాటగా వున్నప్పుడే ఆ దాంపత్యం చిరకాలం వర్ధిల్లేది. నీవు పెళ్ళి అనే పదానికే తలవంపులు తెచ్చావు మిష్టర్ రాఘవా! అమాయకురాలైన రేఖకు అన్యాయం జరగడం నేను సహించలేను. సహించను.''


''కళ్యాణీ! రేఖ నాతో తనకున్న సంబంధ బాంధవ్యాలన్నీ తెంపుకొని వెళ్ళిపోయింది. నీవైనా నన్ను అర్థం చేసికో...ప్లీజ్...''

''నీ తేనె మాటలకు, పైమరచి, పరవశించి పోవడానికి నేను మునుపటి కళ్యాణిని కాదు ఏది ఏమైనా నా నిశ్చయాన్ని బ్రహ్మ రుద్రాదులు వచ్చినా మార్చ లేరు. అభిజాత్యం ఎక్కువగాకల మిమ్మల్ని నేను అభిలషించడంలేదు. అభిమానించలేను. మన్నించలేను. కాదుకూడదని మీరు మరీ మొండికేస్తే కోర్టుకి ఎక్కుతాను. ద్రౌపదికి అయిదుగురు భర్తలూ, శ్రీకృష్ణునికి పట్టపురాణులు ఎనిమిదిమందే కాక పదహారు వేల గోపికలూ—ఆ నాటి సాంఘిక పరిస్థితుల ప్రాబల్యం కావచ్చు. కానీ నేడు భార్య బ్రతికి ఉండగా మరొకరి మెడలో ఉరి త్రాడు బిగించడం మహా నేరం. కోర్టుకు ఎక్కిన అవమానం, అప్రదిష్ట పొందాలంటే మీ యిష్టం.'' కర్కశంగా, దృఢంగా పల్కుతున్న కళ్యాణిని, చూసి నివ్వెరపొయ్యాడు రాఘవ.

నిన్నటిదాక నాగస్వరం విన్న నాగుపాములా తానన్నమాటకి అవుననే కళ్యాణీ, నేడు పడగ విప్పి బుసలు కొడుతున్న నాగుపాము. స్త్రీశక్తి ఆది శక్తి అన్నారందుకనే కాబోలు.

కానీ స్టాఫ్ సమక్షంలో, పుర ప్రముఖుల సమక్షంలో తను వివాహం ఘనంగా జరిగింది. పలువురు ప్రశంసించారు తమ ఆదర్శ వివాహాన్ని. కానీ నేడు తానూ, కళ్యాణి విడిపొయ్యారంటే తనెంత అవహేళనకు గురి అవ్వాలి. వాళ్ళ గుసగుసలకూ, నిందలకూ తలవంచాలి. పోనీ కళ్యాణి అక్కడైనా ఉద్యోగం మానేస్తే

## పారేయకండి :




## సీసాలు డబ్బాలతో పూలకుండీలు ...

'పప్' డబ్బా మూతలు, పౌడర్ డబ్బాలు, షాంపూ సీసాలదాకా ఎన్నో మనం ఎందుకూ పనికిరావనుకుని పారేస్తుంటాం. కాని వాటితో పూలకుండీలు (ఫ్లవర్‌వాజ్‌స్) చెయ్యవచ్చు. మనం పూలకుండీగా తయారు చేసుకోదలచిన డబ్బాకు చుట్టూరా పెట్టి కుట్టడానికి చాలినంత పాత పూల గుడ్డ కత్తిరించండి. దాన్ని డబ్బాకి చుట్టి గుండు సూదులతో బిగించండి! సరదా వుంటే సొంతంగా ''ఫాబ్రిక్ పెయింట్స్'' లతో వాటి మీదే ఒక డిజైన్డ్ ఫ్లవర్ చేసి వేయండి. దానిలో ప్లాస్టిక్ పూల గుత్తులు, బరువుగా నిలిచేటందుకు యిసుక పోసి మధ్యలో మరొకటి పెట్టి పెరువులు, ఇట్లాగా వాటి మీద పెట్టండి, బరేగా వుంటాయి. ఇలాగే రకరకాల పౌడర్ వచ్చే షాంపూ సీసాలు కూడా వాటి మీద కుంచెతో రంగులు డిజైన్లు వేసి వాడండి! (పిల్లలకి అందుతే ప్రమాదం.పగులగొట్టడమే కాక చేతులకు గాయాలు చేసుకుంటారు.)

— జె. పద్మ

# పత్రికా డైరీ

## టీడబ్బులడిగితే హత్య!

జూన్ అయిదో తేదీ రాత్రి సికింద్రాబాద్‌లోని వో టీ షాపులో బాలకృష్ణమ్మనే ఒకతను, అతని మిత్రుడు టీ తాగి హాయిగా బయలుదేరారట. టీ షాపు సొంతదారు టీ డబ్బు లేవ్వనో కేక పెట్టినా వారు వినిపించుకోలేదో సరికదా ఆయనో ముగ్గురు వ్యక్తులను వారివెంట తరిమాడట. బాలకృష్ణమ్మకు కోపం వచ్చి టీ డబ్బులడగ వచ్చిన ముగ్గురిలో 24 ఏళ్ళ షేక్‌అబ్దుల్లా అనే అతన్ని కత్తితో పొడిచి చంపి చక్కాబోయాడట.

## అవమానిస్తే హత్య!

తనను దూషించి అవమానించాడన్న కోపంతో మైసయ్యఅనే ఒకతను తన బంధువు పోచయ్యను 5వ తేదీరాత్రి నిద్రపోతుండగా పొడిచి చంపి మరీ పారిపోయాడట.

## పూర్వజన్మస్మృతి

విశాఖ పట్నానికి చెందిన వో రైల్వేఉద్యోగి సింహాచలం అనే ఆయన కూతురు ఇరవై ఏళ్ళ సావిత్రికి ఆమె ఎనిమిదో ఏట పూర్వజన్మస్మృతి కలిగిందట. రాను రాను అది అభివృద్ధి అయి ఆమె చాలా కచ్చితంగా తన గతజన్మ వృత్తాంతం చెప్పిందట. తనుపూర్వజన్మలో ముదినేపల్లి అనే గ్రామంలో పుట్టినట్టు, ఆ జన్మలో ఎనిమిదో తరగతి వరకు చదివినట్టు, 1947 లో తన పదిహేడోఏట భావిలోపడి చనిపోయినట్టు చెప్పడమేగాక, ముదినేపల్లి తీసుకువెళ్ళి గత జన్మలో తనతల్లిని, తండ్రిని, తోబుట్టినవారిని, తను చదువుకున్న స్కూలు, వూరు, అన్నికూడా ఎంచక్కా ఆనవాలు కట్టిందట.

## నిరాడంబర వివాహం

చంబా గ్రామంలో పనిచేస్తున్న వో కోటీశ్వరులైన డాక్టరుగారు నలుగురు స్నేహితులతో తను పెళ్ళాడబోయిన వారింటికివెళ్ళి పెళ్ళికూతురును తీసుకు వో ఆలయానికి వెళ్ళి అక్కడ అతి నిరాడంబరంగా వివాహం చేసుకున్నారట. ఈ కోటీశ్వరుని పెళ్ళికి కేవలం ఇరవై యొక్క రూపాయేనట ఖర్చయినది. శుభం — కాని కట్నకానుకలు తీసుకోకుండా నేనుక నిన్ను జేసుకున్నానోచ్చనాకామె చెవిలో ఇల్లుగట్టుకోకుండా వుంటే అతనభినందనీయుడే!

## తలుపు తెరవగానే పొడవడమా!

కర్నూలు కుక్కటేట్‌లో హెడ్‌క్లార్కుగా పనిచేస్తున్న నరసింగరావు అనే ఆయన కుమారుడు 22 ఏళ్ళ సత్యమూర్తి మే 25వ తేదీన మధ్యాహ్నం ఇంట్లో భోంచేస్తుండగా ఎవరో వచ్చి పిలిచారట. "ఎవరదీ" అంటూ అతను వీధి తలుపు తీసేసరికి ఎవరో కొందరాతన్ని పొడిచి పారిపోయారట. సత్యమూర్తి కర్నూలా సుపత్రిలో కోలుకుంటున్నట్టే కనబడి, చివరికి చని పోయాడట.

## రంగుల కళ్ళద్దాలు కళ్ళకే చెరుపా!

ఎండకు భయపడి కళ్ళను కాపాడుకోవాలనే తాపత్రయంతోగాని, లేక ఫ్యాషను కోసం గాని రంగు కళ్ళజోళ్ళను పెట్టుకునే వారు నిజంగా తమ కళ్ళను తామే శక్తి కొద్దీ పాడు చేసుకుంటున్నారని న్యూయార్క్‌కు చెందిన "పీటర్ విజన్ ఇన్‌స్టిట్యూట్" డైరెక్టరు లారెన్స్ ఆసెన్ అన్నారట. బజారులో కంటికి అందంగా కనపడిన కళ్ళజోడు కొనుక్కొని రూపాయని తగిలించుకు తిరగడం వల్ల తల నొప్పి, కళ్ళు పీకుట, కళ్ళ నుంచి నీరు కారుట, కళ్ళ దురద వంటివి వస్తాయట. ఈ అద్దాలు ఏ మాత్రం సూర్యరశ్మిలో నున్న ఇన్‌ఫ్రారెడ్‌కాని, అల్ట్రావయిలెట్ కిరణాల నుంచి గాని కంటిని కాపాడలేవని ఆయన నిర్మొహమాటంగా అనేశారట. కళ్ళజోడు చాలా ఖరీదు పెట్టి కొన్నా ఆ ధరంతా ఫ్రేముదే అయి ఉండి, ఒక్కొక్కసారి అద్దాలు చాలాతక్కువ రకంవి ఉండవచ్చునని, కనుక కళ్ళజోడు ఎక్కువ ఖరీదుతో కొన్నంత మాత్రాన నా జోడు మంచిదోచ్చనుకోరాదనీ, కూడా ఆయన హెచ్చరించాడట. ఏ జోడూ లేకుండా కళ్ళను అలానే వదిలేయడం మంచిదని, ఎండ కళ్ళ మీదట్ట రాకుండా చూసుకోవడం, కళ్ళకు పనిలేనప్పుడు కళ్ళు మూసుకుని కళ్ళకు విశ్రాంతి నివ్వడం చాలా మంచి పద్ధతి అని ఆ ఇన్‌స్టిట్యూట్ అభిప్రాయపడ్డదట. ఒక వేళ కళ్ళకు జోడు పెట్టుకోదలిస్తే "గ్రే" రంగు (ఎండు గడ్డి లేకపూదా రంగనచ్చు) మంచిదనీ, ఇంద్రధనుస్సు వంటి రంగులు, పూత ఉన్నరంగులు మంచివిఎంతమాత్రమూ కావని కూడా ఆ ఇన్‌స్టిట్యూట్ అభిప్రాయపడిందట. ఇట్స్ టైమ్ టు చేంజ్యువర్ గ్లాసెస్!

## నీటి కరువు.

కొత్తగూడెంలో నీటి కరువు శృతి మించిందట. మనుగూరులో పనిచేసే వో కార్మికుడు, గనులో పనిచేసే కార్మికుడొకడు సరి అయిన సమయానికి కనీసం గుక్కెడు మంచినీళ్ళు దొరకనందువల్ల చనిపోయారట. మనుగూరు ప్రజలు నీళ్ళ కోసం ఎనిమిది కిలో మీటర్లు వెళ్ళాల్సి వస్తోందట, తెచ్చే నీరు దారిలోనే తాగెయ్యాల్సి రావచ్చు ఆ ఎండకు!

## విమానం మిస్ అయినా ...

12వ తేదీ రాత్రి రెండున్నర గంటలకు బొంబాయి శాంతాక్రజు విమానాశ్రయం నుంచి ఝామ్మని ఎగరబోయిన ఎయిర్ ఫ్రాన్స్ విమానం బోయింగ్ 747 పైరుషగిరి అంతతో-

---

తను తలెత్తుకొని తిరుగగలడు. కావాలంటే కళ్యాణి వేరేచోట ఉద్యోగానికి ప్రయత్నించవచ్చు, దానికి తను సహాయం చేయగలడు.

అదే అన్నాడు కళ్యాణితో రాఘవ.

అదోమాదిరిగా నవ్వింది కళ్యాణి. "నా జీవితంతో చెలగాట మాడావు. దాన్ని నాశనం చేశావు నా బ్రతుకు తెరువుల ప్రమేయం నీ కనవసరం. తప్పు చేయని నేను దోషిగా తల వంచుకొని పారిపోలేను. నాఆత్మ ధృతే నాకు రక్ష. దయచేసి వృథా ప్రసంగాలతో కాలయాపన చేయక మర్యాదగా వెళ్తే యిద్దరికీ మంచిది. కాకపోతే ఈ మిగిలిఉన్న మర్యాదకూడ దక్కదు." అంటూ చివ్వున ముఖాన్ని వెనక్కి త్రిప్పేసుకుంది అతన్నికి కనబడకుండా తన కన్నీరు.

## అభిమానవతులు

హతాశుడయ్యాడు రాఘవ. కాలగమనం ఆగలేదు. ఋతువులు మారుతునే ఉన్నాయి.

ఆర్డర్సు చేతో పట్టుకొని హుందాగ, గంభీరంగా నడుస్తూ మేనేజరు గదిలోకి అడుగుపెట్టింది రేఖ.

కనురెప్ప వేయడం మర్చిపొయ్యాడు రాఘవ. నోటమాట రాలేదు క్షణకాలం.

ఆశ్చర్యంనుండీ, సంభ్రమంనుండీ తేరుకొన్న తర్వాత "రేఖా! ఇన్నాళ్ళు ఎక్కడ వున్నావు? నీ కోసం తపించి అలమటించానురా. పోనీలే ఇప్పటికైనా దయ కల్గింది నామీద. జితేంద్ర ఎలాగున్నాడు? బాగున్నాడా? ఏం చదువుతున్నాడు? వాడి ఆటపాటల్ని చూసుకొని మురిసిపొయ్యే భాగ్యం లేకుండా చేశావు." అంటూ ఆదుర్దాగా, ఆర్ద్రంగా అడిగాడు.

కానీ ఆ మాటల్ని వినిపించుకోనట్లే "సార్! ఇక్కడ క్రొత్తగా పోస్టు అయిన లేడీ క్లర్కుని" అంటూ ఆర్డర్సు కాగితాన్ని ఆతని ముందుంచి రాఘవతో అంతకు ముందు పరిచయం లేనట్లే ముభావంగా, ఠీవిగా, దర్పంగా నిలబడింది రేఖ.

రెంటికి చెడ్డ రేవడి అయ్యాడు రాఘవ. మనిషి అవమానంతో కుంచించుకుపొయ్యాడు. ఇంకా అక్కడే ఉండి అభాసు పాలవడం యిష్టంలేక ఉద్యోగానికి కాస్త రాజీనామా యిచ్చేసి పారి పొయ్యాడు పాపం రాఘవ!